**EVENT** : Inauguration of CCTV Cameras in S.G.S.arts College Premises by JEO Smt Sada Bhargavi,TTD and attended DEO Sri Govindarajan, Principal Dr. N.Venu Gopal Reddy, NAAC Co-ordinator Sri.D.Parameswara, President Dr.D.Chandra Kesavulu Naidu, Secretary- Dr.K.Vijaya Kumar, Treasurer- Dr.K.Koteswaraiah and other Alumni members

**DATE**: 31-08-2022









# చదువులమ్మకు చేయూత

## పూర్వవిద్యార్థుల ఆదర్శం



పశువైద్య కళాశాలలో ప్రతాప్ వి.రెడ్డి నిర్మించిన దాణా నాణ్యత ప్రయోగశాల

తమకు భవితనిచ్చిన కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పూర్వ విద్యార్థులు తలచారు. అందుకు వసతులు కల్పించి చదువులమ్మ రుణం తీర్చుకున్నారు. కళాశాలల్లో విద్యాభ్యాసం చేసిన ఎందరో ఉన్నత హోదాల్లో ఉన్నారు. ఏటా సమ్మేళనాలు, సమావేశాలు నిర్వహించుకుని కళాశాలల అభివృద్ధికి చేయూతనిస్తున్నారు. అందులో భవనాల నిర్మాణంతోపాటు, సీసీ కెమెరాల వ్యవస్థ ఏర్పాటు చేశారు. ప్రతిభావంత విద్యార్థులకు బంగారు పతకాలు అందిస్తున్నారు.

- న్యూస్‌టుడే, (పశువైద్య వర్సిటీ, ఎస్వీయూ)

### రూ.6 కోట్లతో భవనాలు

తిరుపతిలోని పశువైద్య కళాశాలలో 1981లో బీవీఎస్సీలో ప్రవేశం పొంది నాలుగేళ్ల డిగ్రీ అందుకుని విదేశాల్లో. ఉద్యోగం కోసం వెళ్లి చివరకు అమెరికాలో వ్యాపారవేత్తగా రాణిస్తున్నారు.. ప్రతాప్ వి. రెడ్డి. ఉన్నతస్థితిలో ఉన్న ఆయన.. విద్యనందించిన కళాశాలకు తన వంతు సాయం చేసేందుకు ముందుకొచ్చారు. రాష్ట్రంలోని పాడిరైతులకు నాణ్యమైన దాణా అందించాలని తలచి విదేశాల్లో అందుబాటులో ఉన్న అధునాతన దాణా నాణ్యతా ప్రయోగశాలను తిరుపతిలోని పశువైద్య కళాశాల ఆవరణలో అందుబాటులో తీసుకొచ్చారు. ఆధునాతన సౌకర్యాలు, యంత్ర పరికరాల కోసం రూ.5 కోట్లు వెచ్చించారు. రాష్ట్రవ్యాప్తంగా దాణా నమూనాలు ప్రస్తుతం ఈ ప్రయోగశాలకు నాణ్యత నిర్ధరణకు వస్తున్నాయి. అంతే కాదు కళాశాలలో పూర్వ విద్యార్థులు నిర్మించుకున్న అతిథి గృహంపై రెండో అంతస్తును రూ.కోటి వెచ్చించి నిర్మించి అవసరమైన ఫర్నిచర్ సమకూర్చారు.

### గురువు పేరుతో బంగారు పతకం

తన గురువు డాక్టర్ ఆంజనేయ ప్రసాద్ పేరు మీద ఉత్తమ ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు రూ.5 లక్షలతో బంగారు పతకం ప్రదానానికి అవసరమైన నిధులు సమకూర్చారు. ఆయన కళాశాలకు చేస్తున్న సేవలకు గుర్తుగా ప్రతాప్ వి. రెడ్డి పేరున ఆయన స్నేహితులు బంగారు పతకాన్ని అందుబాటులోకి తీసుకు రావడం విశేషం.

### భవితనిచ్చిన కళాశాలకు భద్రత

తితిదే ఆధ్వర్యంలో 1969లో శ్రీగోవిందరాజ స్వామి ఆర్ట్స్ కళాశాల ఏర్పాటైంది. అప్పట్నుంచి లక్షలాది మంది విద్యార్థులు ఇక్కడ విద్యాభ్యాసం చేసి వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. కళాశాలలో 2015లో పూర్వవిద్యార్థుల సంఘాన్ని ఏర్పాటు చేశారు. సంఘానికి అధ్యక్ష, కార్యదర్శులుగా డాక్టర్ డి. చంద్రకేశవులునాయుడు, విజయకుమార్ నియమితులయ్యారు. వీరితో పాటు కళాశాలలో ప్రస్తుతం ప్రిన్సిపల్‌గా, వైస్ ప్రిన్సిపల్‌గా, అధ్యాపకులుగా పనిచేస్తున్న వారిలో దాదాపు పదిమంది ఈ కళాశాల విద్యార్థులే కావడం గమనార్హం. దీంతో కళాశాల అభివృద్ధిలో పూర్వవిద్యార్థుల సంఘాన్ని పూర్తిస్థాయిలో భాగస్వామ్యం చేయాలని తలచారు. సంఘంలో ప్రస్తుతం దాదాపు 500 మంది సభ్యులుగా ఉన్నారు.



సీసీ కెమెరాల స్క్రీన్‌ను పరిశీలిస్తున్న జేఈఓ సదా భార్గవి

ఏడాదికోసారి సమావేశమై నిధులు సమకూర్చుకునేవారు. ఇలా రూ.7 లక్షలు సమకూరాయి. ఇందులో రూ.2.12 లక్షలతో 32 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కళాశాల భద్రతకు భరోసా కల్పించారు. సీసీ కెమెరాల వ్యవస్థను ఇటీవల తితిదే తిరుపతి జేఈవో సదా భార్గవి ప్రారంభించి కళాశాల పూర్వవిద్యార్థుల సంఘాన్ని అభినందించారు.

అలరించిన త్యాగరాజ సంగీత నృత్యోత్సవం